పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

కళ్యాణ మండప నిర్మాణానికి ఎమ్మెల్యే స్థల పరిశీలన 2



సంపుటి : 01 | సంచిక : 263 | వరంగల్ | ఆదివారం, 19 జులై 2026 | పేజీలు : 02





# మీ సమస్యలు సీఎం దృష్టి తీసుకు వెళ్తా

**రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన రేషన్ డీలర్ల రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేశ్ బాబు**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :**

రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు, సీఎం మాజీ సలహాదారుడు వేము నరేందర్ రెడ్డిని రేషన్ డీలర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు, కార్యవర్గ బృందం కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రస్తుతం రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఆర్థిక, వృత్తిపరమైన ఇబ్బందులను, పెరుగుతున్న షాపుల నిర్వహణ వ్యయాలు, షాపుల అద్దెలు, హమాలీ ఖర్చులు, ఇంటర్నెట్ చార్జీలు, విద్యుత్ బిల్లులు, గుమస్తాల వేతనాలు మరియు ఇతర నిర్వహణ ఖర్చుల కారణంగా ప్రస్తుతం లభిస్తున్న కమీషన్‌తో రేషన్ షాపులను నిర్వహించడం అత్యంత కష్టసాధ్యంగా మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు కొరకు పెట్టిన గౌరవ వేతనం, కమీషన్ పెంపు హామీల అమలుకు చొరవ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యలు పరిష్కరించవలసిందిగా రాజ్యసభ సభ్యులు, CM మాజీ సలహాదారులు "శ్రీ వేం నరేందర్ రెడ్డి నీ హైదరాబాద్ లోని వారి నివాసంలో కలసి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ప్రధాన డిమాండ్ లు అన్నీ కూడా వారి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలో CM వద్దకు రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేశ్ బాబు ను &డీలర్ల ప్రతినిధులను తీసుకువెళ్ళి రాష్ట్ర డీలర్ల సమస్యలన్నీ తప్పకుండా పరిష్కారమయ్యేలా చూస్తానని రమేశ్ బాబు' కు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రమేశ్ బాబు, రాష్ట్ర జిల్లాల ప్రతినిధులు Md. సాదిక్ పాష, పులిమామిడి సువర్ణ లక్ష్మీనారాయణ, యెలుగని బానుచందర్ గౌడ్, చిలగాని జ్యోతి మోహన్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హైదరాబాద్, రెడ్ హిల్స్ లో తెలంగాణ ఎస్సీ/ఎస్టీ ఇండస్ట్రియల్ చాంబర్ ఆఫ్ కామర్స్ (టీఎస్ఐసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రైజ్ హర్-26 మహిళా సాధికారత సదస్సు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళల సంక్షేమం, సాధికారత, ఆర్థిక స్వావలంబనకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలు ఎల్లప్పుడూ పాజిటివ్ ఎనర్జీతో ముందుకు సాగాలని, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి "పే బ్యాక్ టూ సొసైటీని ప్రతి ఒక్కరిని అలవర్చుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షిస్తూ జాతీయ గౌరవాన్ని పెంపొందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (TGIIC) చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, ఇండస్ట్రియల్ కామర్స్ డిపార్ట్మెంట్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, PMEGP రవి, SBI లీడ్ డిస్టిక్ మేనేజర్ మూర్తి,వి హబ్ డైరెక్టర్ జావేద్ అక్తర్ షేక్ ,TSICC ప్రెసిడెంట్ నల్ల బాబు తదితరులు పాల్గొన్నారు.




WANTED
విలేకరులు కావలెను
పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..
9866366702, 9963261745







# కళ్యాణ మండప నిర్మాణానికి స్థల పరిశీలన

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో నిర్మించనున్న కళ్యాణ మండపం కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో కళ్యాణ మండపం నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి సంబంధించిన అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. భక్తుల అవసరాలకు అనుగుణంగా విశాలమైన, ఆధునిక సౌకర్యాలతో కళ్యాణ మండపాన్ని నిర్మించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఎంతో ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పుణ్యక్షేత్రమని పేర్కొన్నారు.




**వల్మీడిలోనూ యశస్విని రెడ్డి స్థల పరిశీలన**

వల్మీడి శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో నిర్మించనున్న కళ్యాణ మండపం కోసం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. ఆలయంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న సందర్భంగా, దేవాలయ అభివృద్ధిలో భాగంగా రూ.50 లక్షల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన కళ్యాణ మండపాన్ని నిర్మిస్తానని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హామీ ఇచ్చారు. ఆ హామీ అమలులో భాగంగానే అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి, నిర్మాణానికి అనువైన ప్రదేశంపై చర్చించారు.

**విద్యార్థినులకు యూనిఫాంల పంపిణీ**

పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినులకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి యూనిఫాంలు, విద్యకు అవసరమైన పలు వస్తువులను పంపిణీ చేశారు.







# పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా, హామీలకు అనుగుణంగా వార్డులో పేరుకుపోయిన ముళ్ళకంపచెట్టు, పారిశుద్ధ్య పై నివారణ చర్యలు చేపట్టారు. పాలకుర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి రబీనా సుల్తానా, సహకారంతో వార్డు సభ్యుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ పర్యవేక్షణలో పనులు చేపట్టారు.పాలకుర్తి మండల కేంద్ర ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సిద్ధార్థ్ నగర్ కాలనీలో డోజర్ సహాయంతో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శి రుబీన సుల్తానా, 11వ వార్డు సభ్యులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కాలనీలో పెరిగిపోయిన పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం, మురుగుకు అడ్డంకిగా మారిన పొదలను డోజర్‌తో తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఈ సందర్భంగా పాలకుర్తి మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రమైన కాలనీలే మా ప్రధాన లక్ష్యం. ప్రతి కాలనీని స్వచ్ఛంగా, అందంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాల అని కోరారు.గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇస్తూ గ్రామపంచాయతీ చేపడుతున్న ఈ చర్యలను స్థానిక ప్రజలు అభినందించారు.

# కొడకండ్ల ఏఏఈగా వర్రె కొంరయ్య



**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** పాలకుర్తి శనివారం సబ్ డివిజన్ పరిధిలోని కొడకండ్ల మండల విద్యుత్ శాఖ అడిషనల్ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఏఈ)గా వర్రె కొంరయ్య భాద్యలు స్వీకరించారు,సబ్ డివిజన్ కార్యాలయంలో ఏడిఈ ఆపరేషన్ పాలకుర్తి శ్రీధర్ సమక్షంలో (ఏఏఈ)గా నియామక బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొంరయ్య మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ఏకైక లక్ష్యంగా పని చేస్తానని,వినియోగదారులకు సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తమ దృష్టికి తేవాలని ఈసందర్భంగా కొంరయ్య కోరారు,ఈకార్యక్రమంలో పాలకుర్తి టౌన్ ఏఈ ఆవిరినేని రణధీర్,ఏఈ/ఎస్పిఎం సుమన్,సబ్ ఇంజనీర్ రాకేష్,ఆర్టిజన్ గ్రేడ్ 1 గిరి,(విశ్రాంత) లైన్ ఇన్స్పెక్టర్ పొన్నం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ ఎ డెల్లి సన్నీ, బొడిగె శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో నియోజవర్గం లో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమాల గడ్డ పాలకుర్తి గడ్డమీద ఉద్యమకారుల కోసం తెలంగాణ ప్రజల కోసం కొట్లాడటానికి ముందుకు వచ్చిన తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఆవిష్కరించామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు నరసింహ, జనగాం నియోజకవర్గ ఇన్చార్జి అనంతల ఆంజనేయులు, పాలకుర్తి మండల అధ్యక్షుడు మూల ప్రభాకర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ పొన్నం యాకయ్య, ఎడెల్లి శ్రీను టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# బమ్మెరలో లోక కవి అందెశ్రీ జయంతి వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండలంలోని బమ్మెర గ్రామంలో పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో శనివారం కవి తెలంగాణ రాష్ట్ర గీత రచయిత ప్రకృతికవి ప్రజల కవి అంద 61వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అందెశ్రీ జయంతి వేడుకల సందర్భంగా పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు కార్యదర్శి ప్రముఖులు హాజరై అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు బుజేందర్ మాట్లాడుతూ పోతన సాహిత్య వేదిక గత కొన్ని సంవత్సరాలుగా దివంగత కవుల జయంతులు& వర్ధంతులు నిర్వహిస్తుందని అందులో భావంగానే అందెశ్రీ జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అందే ఎల్లయ్య అందెశ్రీగా తెలంగాణలో పేరుగాంచారని తెలంగాణ రాష్ట్ర గీతం రచించిన గొప్ప కవి అని పకృతిని ఆరాధించే కవిగా తెలంగాణ కోసం ఎంతో పరితపించి ఎన్నో అభ్యుదయ గీతాలను రాసిన గొప్ప కవి అందెశ్రీ అని కొనియాడారు. కోట్లాది తెలంగాణ గొంతుల్లో జయ జయహే తెలంగాణ గీతమై ఎప్పటికీ నీవు ప్రతిధ్వనిస్తూనే ఉంటావు ప్రజల కవి అందెశ్రీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పోతన సాహిత్య కళావేదిక కార్యదర్శి దేవసాని ఉపేందర్, సిపిఎం మండల నాయకులు సోమసత్యం ,తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ లకావత్ రాములు, పోతన సేవకుడు దేవసాని నరేష్, దొంతర బోయిన అశోక్, జిట్టబోయిన ఎల్లయ్య, మారం రాకేష్, మాడరాజు అశోక్, కళ్లెం నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341